

రాజ్య సభ సభ్యుడు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

**రాజ్య సభ సభ్యుడు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**

గార్ల, నవంబర్ 27: బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా నిలిచి, కంటికి రెప్పలా కాపాడుకుంటుందని రాజ్య సభ సభ్యుడు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. సోమవారం గార్ల ఎంపీటీసీ శీలంశెట్టి రమేశ్, మర్రిగూడెం సర్పంచ్ భూక్యా బుజ్జీ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ భూక్యా రాందాసు, మూడు హరి, మూడు మోజీ, బొడ వీరన్న, జాటోత్ ప్రవీణ్, చిన్న, రామ్ సింగ్, ప్రసాద్, వినోద్, శంకర్, బాబు లాల్, రాజ్య సభ సభ్యుడు, ఎంపీ వద్దరాజు రవిచంద్రను కలిసి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. ఇల్లందు ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియా నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు.

**బీఆర్ఎస్‌లో చేరికలు..**

గెంపెల్ల గూడెంలో మాజీ ఎంపీ సీతారాం నాయక్ ఆధ్వర్యంలో బుడిగ జంగం కాలనీలో 50 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరారు. రాంచంద్రూ నాయక్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. గార్ల పట్టణంలో పది మంది కాంగ్రెస్ నుంచి యువత బీఆర్ఎస్‌లో చేరారు. మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, ఎంపీటీసీ రమేశ్, మందనపు భాస్కర్ రావు, నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చూసి పార్టీలో చేరికలు



ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న వాల్యతండా వాసులు

చిన్న గూడూరు. నవంబర్ 27 : తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలు చూసి ప్రజలు బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. దంతాలపల్లి మండలంలోని పంతులు తండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరగా, వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రం మళ్లీ వచ్చేది బీఆర్ఎస్సే మళ్లీ సీఎం కేసీఆరే అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నెహ్రూనాయక్, ఎంపీటీసీ రమణ రెడ్డి, నాగన్న, సైదులు, రవీదంర్, నరేశ్, భద్రు, బాబుసింగ్, బాలాజీ, సుందర్, యాకూబ్, రాధ, హరియా, కుమార్, రవి, నాగరాజు, వెంకన్న, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుబంధు నిలిపేసిన పాపం కాంగ్రెస్‌దే..

**• బీఆర్ఎస్ రాష్ట్రప్రధాన కార్యదిర్శ నరేశ్ రెడ్డి**



మాట్లాడుతున్న నరేశ్ రెడ్డి

మరిపెడ, నవంబర్ 27: ఏటా ఖరీఫ్, రబీ సీజల్‌లో గ్రామీణ మారుమూల ప్రాంతాల రైతులకు పంట పెట్టుబడుల కోసం సీఎం కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బంధు పథకాన్ని కాంగ్రెస్ ఎన్నికల కమిషన్‌కు చేసిన ఫిర్యాదు మేరకు.. రైతుల ఖాతాల్లో డబ్బులు జమకాకుండా పోయినట్లు బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేశ్ రెడ్డి అన్నారు. మండలంలోని గాలివారిగూడెంలో ఆయన నిర్వహించిన ఎన్నికల ప్రచారం సందర్భంగా రైతుబంధు పథకం నిలిచిపోయిన విషయం తెలుసుకుని కాంగ్రెస్ వైఖరిపై మండిపడ్డారు. తొలుత మాజీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి కేంద్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి, రైతుబంధు నవంబర్‌లో పడకుండా అడ్డుపడ్డారని తెలిపారు. 2018లో రైతుబంధు పథకం కొనసాగుతున్న పథకమని బీఆర్ఎస్ ప్రభుత్వం వివరించి రైతుబంధు నిధుల విడుదలకు కృషి చేసిందన్నారు. స్పందించిన ఎన్నికల కమిషన్ అధికారులు అనుమతి ఇచ్చిన క్రమంలో కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి మరోమారు చేసిన ఫిర్యాదు మేరకు.. ఎన్నికల కమిషన్ రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాకుండా చర్యలు తీసుకుందన్నారు. కర్షకలోకానికి అండగా ఉండాల్సిన తరుణంలో విషం చిమ్మిన కాంగ్రెస్‌కు రాష్ట్రంలోని లక్షలాది మంది రైతుల ఊసురు తగులుతుందన్నారు. అధికారం దాహం లక్ష్యంగా కాంగ్రెస్ అనైతికమైన రాజకీయాలకు పాల్పడుతుందన్నారు. ప్రత్యేక రాష్ట్రం సాధించిన సీఎం కేసీఆర్‌ను విమర్శిస్తే తెలంగాణ సమాజం క్షమించబోదన్నారు. దొంగ దొంగ అన్నట్లు పీసీపీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాక్యలు ఉన్నాయని తెలిపారు. ఓటుకు నోటు దొంగ రేవంత్‌రెడ్డికి జైలు జీవితం తప్పదన్నారు.

# భక్తజన సంద్రం కందగిరి క్షేత్రం

- హాజరైన అశేష భక్తజనం
- అలుపుసొలుపు లేకుండా భక్తుల ప్రయాణం
- గుట్ట దిగువన మొక్కులు చెల్లించుకున్న మంత్రి సత్యవతిరాథోడ్, జిల్లా అధ్యక్షురాలు ఎంపీ, కవిత, జడ్పీ చైర్ పర్సన్ ఆంగోత్ బిందు



గుట్ట దిగువన పూజలు చేస్తున్న మంత్రి సత్యవతిరాథోడ్, ఎంపీ కవిత, జడ్పీ చైర్ పర్సన్ బిందు



మూలవిరాట్‌కు పూజలు నిర్వహిస్తున్న పూజారులు

కురవి, నవంబర్ 27 : కందగిరి లక్ష్మీనర్సింహస్వామి జాతర అశేష భక్తజనం మధ్య కోలాహలంగా జరిగింది. సోమవారం కార్తీ పౌర్ణమి పురస్కరించుకుని రాష్ట్ర మంత్రి సత్యవతిరాథోడ్, జిల్లా పార్టీ అధ్యక్షురాలు, ఎంపీ మాలోత్ కవిత, జడ్పీ చైర్ పర్సన్ ఆంగోత్ బిందులు గుట్ట దిగువ భాగాన ప్రత్యేక పూజలు చేశారు. కొబ్బరికాయలు కొట్టి స్వామివారిని వేడుకున్నారు. కలెక్టర్ శశాంక ఆదేశాల మేరకు.. ఆర్డీవో అలివేలు, ఎంపీడీవో సరస్వతీ, కురవి తహసీల్దార్ సునీల్ సమన్వయంతో పనులను పర్యవేక్షించగా, జాతరలో అన్ని శాఖల అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**భక్తజనగిరి..**

కందికొండ జాతరకు భక్తులు పోటెత్తారు. తెల్లవారు జామున నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు పోటీ పడ్డారు. మధ్యాహ్నం నుంచి వేలాదిసంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. తొర్రూరు డీఎస్పీ వెంకటేశ్వర్‌బాబు సారథ్యంలో మరిపెడ సీఐ రాజు నేతృత్వంలో సీరోలు ఎస్సై రమాదేవీ పర్యవేక్షణలో 100 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. అర్చకులు పురుషోత్తమాచార్యులు, రామానుజాచార్యులు, నర్సింహాచార్యులు, కృష్ణాహాచార్యులు, తులసీ భరతాచార్యులు పూజలు ఘనంగా నిర్వహించారు.

**అఖండ దీపం..**

లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం అనంతరం రాత్రి పర్వత శిఖరంపై అఖండదీపాన్ని(జ్యోతి) కందికొండ గ్రామానికి చెందిన శాలివాహన కులస్తులు, పూజారులు వెలిగించారు. ఈ అఖండ జ్యోతి దర్శనం జిల్లా వ్యాప్తంగా అధిక బాగం కనిపిస్తుంది. గుట్ట ఎక్కలేని వారు దీపాన్ని చూసి తరిస్తారు.

**జంగాల వంశీయుల పులిహోర ప్రసాద పంపిణీ**

ఏటా మాదిరిగానే లక్ష్మీ నర్సింహస్వామి దర్శణానికి వచ్చిన వేలాదిమంది భక్తులకు లేదనకుండా పులిహోర ప్రసాదాన్ని కందికొండ గ్రామానికి చెందిన జంగాల వంశీయులు అందచేశారు. ఈ కార్యక్రమంలో జంగాల నర్సింహారావు, భాస్కరరావు, మంగపతిరావు, డాక్టర్ సునీల్, శ్రీధర్, పీ శ్రీధర్ పాల్గొన్నారు.



గోవిందనామస్మరణతో గుట్టపైకి వెళ్తున్న భక్తజనం

## హ్యాట్రిక్ ప్రభుత్వం రావాలని కోరుకున్న : మంత్రి సత్యవతిరాథోడ్

కురవి, నవంబర్ 27: పేదల సంక్షేమమే లక్ష్యంగా సుపరిపాలన అందిస్తున్న సీఎం కేసీఆర్ మూడో సారీ ముఖ్యమంత్రి కావాలని లక్ష్మీ నర్సింహస్వామిని కోరుకున్నట్లు రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. మండలంలోని కందికొండ గ్రామంలోని కందగిరి లక్ష్మీనర్సింహస్వామి జాతరలో గుట్ట దిగువన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు, పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత, మహబూబాబాద్ జిల్లా జడ్పీచైర్ పర్సన్ ఆంగోత్ బిందులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో తులతూగాలని భగవంతుడిని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం రాజు అనే భక్తుడు ఏర్పాటుచేసిన అన్నదానాన్ని ప్రారంభించారు. స్వయంగా భక్తులకు వడ్డించారు. జడ్పీటీసీ బండి వెంకట్ రెడ్డి, ఐలినరహరి, గుగులోత్ నెహ్రూ, సర్పంచ్‌లు బోడ శ్రీను, జంగిలి హరిప్రసాద్ పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక పౌర్ణమి

- కిటకిటలాడిన ఆలయాలు
- మొక్కులు చెల్లించుకున్న భక్తులు

నెల్లికుదురు, నవంబర్ 27 : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో సోమవారం కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని కుటుంబ సమేతంగా ఉదయం శివాలయాల కెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. దీపాలు వెలిగించారు. కోరిన కోర్కెలు తీర్చాలంటూ మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం వేళ మహిళలు ఇంటి ముంగింట్లో దీపాలు వెలిగించి, ప్రసాదాలు పంచిపెట్టారు.

**చిన్న గూడూరులో..**

చిన్న గూడూరు: మండల కేంద్రంతో పాటు అయా గ్రామాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలు సోమవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. చిన్న గూడూరు శివారులోని ఆకేరులో పుణ్యస్నానాలు చేసి గంగమ్మ తల్లికి పసుపు, కుంకుమలు సమర్పించుకున్నారు. గంగమ్మ తల్లి, పెద్దమ్మ తల్లి, స్థానిక శివాలయాలకు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లి పూజలు నిర్వహించారు.



దంతాలపల్లి: శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



గూడూరు: శివాలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు

**కేసముద్రంలో..**

కేసముద్రం: కార్తీక పౌర్ణమి సందర్భంగా సోమవారం భక్తులు ఉదయాన్నే లేచి ఉసిరి ఆకులు, కాయలతో స్థానాలు ఆచరించారు. ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. ఉసిరి చెట్టు కింద, ఆలయాల్లో దీపాలు వెలిగించి భక్తిభావం చాటుకున్నారు. సాయంత్రం ఇంటి ఆవరణలో దీపాలు వెలిగించి ప్రసాదం పంపిణీ చేశారు.

**డోర్నకల్‌లో..**

డోర్నకల్: కార్తీక పౌర్ణమి వేడుకలు డోర్నకల్ పట్టణం, గ్రామాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డోర్నకల్ శివారులోని శివ క్షేత్ర ఆలయంలో భక్తులు తెల్లవారుజామున నుంచి దీపాలు వెలిగి, పంచ అమృతాలతో పూజలు చేశారు. సా యంత్రం 7 గంటలకు లక్ష దీపోత్సవం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. మన్నెగూ డెం, అమ్మపాలెం శివాలయంలో భక్తులు పూజలు చేశారు.



నెల్లికుదురు శ్రీరామలింగేశ్వరాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

**గూడూరులో..**

గూడూరు: మండలంలో సోమవారం ఘనంగా కార్తీకపౌర్ణమి వేడుకు భక్తులు ఘనంగా నిర్వహించారు. శివాలయం భక్తులతో కిటకిటలాడింది. ఆలయం వెనుక వైపు ఉన్న పాకాలవాగులో నదిస్నానం చేసి, నదిలో దీపాలు వదిలారు. ఆలయ కమిటీ శాశ్వత చైర్మన్ ఏపూరి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బాధ్యులు గాదె సాగర్, దుర్గాల సోమశేఖర్, సురేందర్‌రెడ్డి, శివ ఏర్పాట్లు చేశారు.

**దంతాలపల్లిలో..**

దంతాలపల్లి: కార్తీక పౌర్ణమి వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. తెలవారు జామునే భక్తులు నదుల వద్దకెళ్లి స్నానాలు ఆచరించారు. శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.